అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యం

● రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ● పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన

మంథని: ఇంటిగ్రేటెడ్ కార్యాలయాల భవన నిర్మాణ శిలాఫలకాన్ని ప్రారంభిస్తున్న మంత్రి

మంథని, మార్చి 29: రాష్ట్రంలో ప్రజల సంక్షేమం, అభివృద్ధే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తున్నదని రాష్ట్ర ఐటీ, పరిశ్రమలశాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు పేర్కొన్నారు. స్థానిక ఆర్డీవో కార్యాలయాల ఆవరణలో శనివారం ₹4.50కోట్లతో నిర్మించనున్న ఇంటిగ్రేటెడ్ కార్యాలయాల భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. స్థానిక జిల్లా పరిషత్ బాలికల పాఠశాలలో ₹30లక్షలతో మరమ్మతులు, మౌలిక వసతుల పనుల శిలాఫలకాన్ని, ముత్తారంలోని కేజీబీవీ పాఠశాలలో ₹35లక్షలతో డ్రైనేజీ, ప్రహరీ, మరుగుదొడ్ల నిర్మాణ పనుల శిలాఫలకాన్ని, ముత్తారం మండలం దర్యాపూర్‌లోని టీజీఎంఎస్ పాఠశాలలో ₹80లక్షలతో ఆదనపు తరగతి గదులు, ప్రహరీ, మరుగుదొడ్ల నిర్మాణాలతోపాటు ఇతర పనులను మంత్రి ప్రారంభించారు. ఇక్కడ కలెక్టర్ కోయ శ్రీహర్ష, ఆర్డీవో సురేశ్, ఇన్‌చార్జి తహసీల్దార్ సిరిపురం గిరి, పీఆర్ఈఈ గిరిష్‌బాబు, డీఈ నవీన్‌కుమార్, మున్సిపల్ కమిషనర్ మనోహర్ ఉన్నారు.

జవాబుదారీతనంతో పనిచేయాలి

కమాన్‌పూర్/రామగిరి, మార్చి29: చట్టానికి లోబడి అధికారులు జవాబుదారీతనంతో పని చేయాలని రాష్ట్ర మంత్రి శ్రీధర్‌బాబు సూచించారు. శనివారం కలెక్టర్ కోయ శ్రీహర్షతో కలిసి కమాన్‌పూర్ మండలంలో రూ.50లక్షల డీఎంఎఫ్‌టీ నిధులతో చేపట్టిన తహసీల్దార్ భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. తర్వాత రామగిరి మండలంలో ₹65లక్షలతో చేపట్టిన తహసీల్ కార్యాలయ భవన నిర్మాణ పనులు, ₹67లక్షలతో కస్తూర్బాగాంధీ విద్యాలయానికి అప్రోచ్ రోడ్డు, కాంపౌండ్‌వాల్ పనులు, మంథని ఆర్డీవో కార్యాలయం వద్ద ₹4.5కోట్ల డీఎంఎఫ్‌టీ నిధులతో చేపట్టిన సమీకృత ప్రభుత్వ కార్యాలయాల సముదాయం నిర్మాణ పనులు, ₹30లక్షలతో జడ్పీ ఉన్నత పాఠశాల (బాలికలు) వద్ద రిన్నోవేషన్ పనులు, ₹35లక్షలతో ముత్తారం కస్తూర్బాగాంధీ విద్యాలయం అభివృద్ధి పనులు, ₹80లక్షలతో ముత్తారం మోడల్ స్కూల్ అభివృద్ధి పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. ఇక్కడ కలెక్టర్ కోయ శ్రీహర్ష, మంథని ఆర్డీవో సురేశ్, మున్సిపల్ కమిషనర్ మనోహర్, తహసీల్దార్లు, పీఆర్ ఎస్ఈ చక్రవర్తి, పీపీఆర్ ఈఈ గిరిష్‌బాబు, డీఈ నవీన్‌కమార్ ఉన్నారు.

ముగిసిన న్యాయవాదుల నిరాహార దీక్ష

ఫర్టిలైజర్‌సిటీ, మార్చి 29: హైదరాబాద్ చంపాపేటలో ఇజ్రాయెల్ న్యాయవాదిని హత్య చేసిన హంతకులను అరెస్ట్ చేయాలని, న్యాయవాద రక్షణ చట్టం తీసుకురావాలని డిమాండ్ చేస్తూ గోదావరిఖని బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కోర్టు ఎదుట చేపట్టిన నిరాహార దీక్ష శనివారం నాలుగో రోజుతో ముగిసింది. న్యాయవాదుల న్యాయమైన డిమాండ్లపై రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ సీఎం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారానికి కృషి చేయనున్నట్లు హామీ ఇచ్చినట్లు న్యాయవాదులు తెలిపారు. ఈ దీక్షా శిబిరాన్ని హెచ్ఎంఎస్ నాయకుడు జక్కుల నారాయణ సందర్శించి మద్దతు ప్రకటించారు. ఇక్కడ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు తౌటం సతీశ్, ప్రధాన కార్యదర్శి జవ్వాజి శ్రీనివాస్, న్యాయవాదులు గోసిక ప్రకాశ మహేందర్, గోపాల్‌రెడ్డి, ఏజీఎం సౌజన్య, ఇరుగురాల మహేందర్, ఎండీ ఉమర్, మేడ చక్రపాణి, సంజయ్ కుమార్, పంగ శంకర్, సీతాకారి చంద్రశేఖర్, నడిపెల్లి కిషన్‌రావు, చందాల శైలజ, సానం మురళీధర్, బోడ సమ్మయ్య, నూతి సరేశ్, ఎంచర్ల మహశ్,, రజిత, గోలి తిరుపతిరావు, కిరణ్ ఉన్నారు.

3న తైబజార్ వేలం

పెద్దపల్లి, మార్చి 29: ఏప్రిల్ 3న తైబజార్ బహిరంగ వేలం పాట నిర్వహిస్తున్నామని మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేశ్ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 1ఏప్రిల్ 2025 నుంచి 31 మార్చి 2026 వరకు తైబజారు కాంట్రాక్ట్ కోసం పెద్దపలి మున్సిపల్ కార్యాయలంలో ఈ నెల 3న ఉదయం 11గంటలకు బహిరంగ వేలం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఆసక్తి ఉన్నవారు ఏప్రిల్ 2లోగా ₹50వేల నగదు రూపేనా మున్సిపల్‌లో డిపాజిట్ చెల్లించాలని, ఇతర వివరాలకు కార్యాలయ పనివేళలో సంప్రదించాలని సూచించారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED
HOUSE FOR SALE
★కమర్షియల్ బిల్డింగ్ అమ్మబడును, కరీంనగర్ విద్యారణ్యపురి రోడ్ నెం-1 లోని ఆర్యన్ హాస్పిటల్ వెనుక బిల్డింగ్ 4 గుంటలు అమ్మబడును. Cont: ఆర్యన్ హాస్పిటల్ నందు సంప్రదించగలరు.
NTK-337565
PLOT FOR SALE
★ఉగాది ఆఫర్: ఫ్రీ ప్లాట్ పొందండి. కేవలం 1,000/- రూపాయలతో 6 లక్షల 150 గజాలు ప్లాట్ పొందండి. బుకింగ్ అమౌంట్: 10,000/- EMI 30 నెలలు. Ph: 9392256585 / 7238916456.
NT-330921-All
LOST
★Boga Rajendraprasad S/o. Manikyam, H.No. 8-90, Avunoor, Mustabad mandal, Rajanna Sircilla Dist. My Passport No. Q509095 Lost by travelling If any one find please Cell. 8978974415.
NTK-00000
CHANGE OF NAME
★I Manda Anuja W/o Manda Sampath (Old Name), H.No. 3-49, Malkapur, Boinapally mandal, Rajanna Sircilla Dist. My Name was changed to Manda Anusha W/o Sampath (New Name)
NTK-00000
★I Mulige Aarvi D/o Mulige Srinivas (Old Name), H.No. 4-107/1, Gopalraopally, Thangallapally mandal, Rajanna Sircilla Dist. My Name was changed to Mulige Hanvitha D/o Mulige Srinivas (New Name)
NTK-00000
గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.
Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 9182 777 571
9182 777 189

బీఆర్ఎస్‌తోనే గ్రామాల అభివృద్ధి

● మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్

మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్‌ను సన్మానిస్తున్న రచ్చపల్లి గ్రామస్తులు

మంథని/మంథని రూరల్, మార్చి 29: గ్రామాల అభివృద్ధి, ప్రజల బాగోగులు కోరుకునే ఏకైక పార్టీ బీఆర్ఎస్సేనని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ పేర్కొన్నారు. మంథని మండలంలో నూతనంగా ఏర్పాటైన ఆర్‌అండ్‌ఆర్ కాలనీ రచ్చపల్లికి గ్రామపంచాయతీ గెజిట్ నోటిఫికేషన్ కల సాకారమైన సందర్భంగా గ్రామస్తులు శనివారం మంథని పట్టణంలోని రాజగృహాలో పుట్ట మధూకర్‌ను కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా మధూకర్ మాట్లాడుతూ బీఆర్ఎస్ హయాంలో తాను ఎమ్మెల్యేగా సింగరేణి ప్రభావిత గ్రామమైన రచ్చపల్లికి పునరావాస కాలనీని ఏర్పాటు చేయించానని, సకల సౌకర్యాలు కల్పించినట్లు గుర్తు చేశారు. అయితే గ్రామానికి గ్రామపంచాయతీ గెజిట్ నోటిఫికేషన్ కోసం గ్రామ మాజీ సర్పంచ్ కనవేన శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీ మిర్యాల ప్రసాద్ రావు, మాజీ ఉపసర్పంచ్ సదానందం ఎంతో శ్రమించారని, వారు పడిన కష్టానికి ఈనాడు ఫలితం దక్కిందన్నారు. అయితే, గెజిట్ వచ్చి తొమ్మిదినెలలైనా బయటకు రాకుండా కాంగ్రెస్ నేతలు తొక్కిపెట్టారని, అయినా గవర్నర్ వద్దకు వెళ్లి గెజిట్‌ను తీసుకువచ్చారని చెప్పారు. అధికారంలో ఉన్నందునే కాంగ్రెస్సోళ్లు గ్రామాల్లో కనిపిస్తున్నారని, లేదంటే మంథని ఎమ్మెల్యే ఇక్కడ కనిపించేవారు కాదని, హైదరాబాద్‌కే పరిమితమయ్యేవారని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో సింగరేణి ఓసీపీ విస్తరణలో అనేక ప్రభావిత గ్రామాలను సంస్థ స్వాధీనం చేసుకున్నా ఒక్క గ్రామానికి న్యాయం జరుగలేదని, సింగరెడ్డిపల్లి, పెద్దంపేట, మంగలిపల్లి వంటి గ్రామాల ప్రజలు పునరావాసానికి కూడా నోచుకోలేదన్నారు. కానీ రాష్ట్ర ఏర్పాటు తర్వాత తాను ఎమ్మెల్యేగా రచ్చపల్లి, అక్కెపల్లి, లద్నాపూర్ గ్రామాలకు పునరావాస కాలనీలను ఏర్పాటు చేయించానని, సింగరేణి చరిత్రలోనే కొత్త ప్యాకేజీలు, పరిహారం ఇప్పించినట్లు గుర్తు చేశారు. రచ్చపల్లి సింగరేణి భూనిర్వాసితులకు ఆదర్శంగా నిలుస్తుందని పేర్కొన్నారు. అనంతరం గ్రామస్తులు మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్‌కు పూలమాల వేసి సత్కరించి, కృతజ్ఞతలు తెలిపారు. అంతకు ముందు రచ్చపల్లి కూడలిలో తెలంగాణ తొలి సీఎం కేసీఆర్, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ చిత్ర పటాలకు పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో గ్రామస్తులు నల్లగొండ లింగయ్య, సింగనవేన కుమార్, నాగరాజు, లింగయ్య, మల్లేశ్, సతీశ్, వడ్లకొండ శ్రీనివాస్, రామస్వామి, రామ్మూర్తి ఉన్నారు.

అభిమాని అంతిమయాత్రకు హాజరు

కమాన్‌పూర్, మార్చి 29: పెంచికల్‌పేటకు చెందిన కుంభం లచ్చమ్మ మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్‌కు వీరాభిమాని. పెంచికల్‌పేటకు పుట్ట మధూకర్ ఎప్పుడు వెళ్లినా లచ్చమ్మను కలిసి.. ఆమె యోగక్షేమాలు అడిగి తెలుసుకునేవారు. అనారోగ్యంతో లచ్చమ్మ మృతి చెందగా, మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ శనివారం బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. లచ్చమ్మ పార్థివదేహంపై పూలమాల వేసి నివాళులర్పించారు. తర్వాత లచ్చమ్మ పాడె మోసి అంతిమ యాత్రలో పాల్గొన్నారు. తన అభిమాని మృతి చెందడంతో పుట్ట మధూకర్ భావోద్వేగానికి గురయ్యారు.

కాల్వశ్రీరాంపూర్: ముందస్తు ఉగాది వేడుకల్లో ఉపాధ్యాయులు, విద్యార్థులు

పెద్దపల్లి కమాన్: ట్రినిటీ స్కూల్‌లో పూజలు చేస్తున్న మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ డాక్టర్ మమతారెడ్డి

మంథని: బాయ్స్ హైస్కూల్‌లో ఉగాది వేడుకలు నిర్వహిస్తున్న ఉపాధ్యాయులు

ముందస్తు ఉగాది సంబురాలు

కాల్వశ్రీరాంపూర్, మార్చి29: జిల్లాలో పలు ప్రభుత్వ, ప్రైవేట్ విద్యాసంస్థల్లో శనివారం ముందస్తు ఉగాది సంబురాలు జరుపుకొన్నారు. కాల్వశ్రీరాంపూర్‌లోని వేదవ్యాస ఉన్నత పాఠశాలలో గణపతి పూజ నిర్వహించారు. తర్వాత విద్యార్థులకు ఉగాది పచ్చడి, స్వీట్లు పంచారు. సంస్కృతీ సంప్రదాయాలను కాపాడుకోవాల్సిన భాధ్యత మనందరిపై ఉందని కరస్పాండెంట్ ఉమామహేశ్వర్ సూచించారు.

ట్రినిటీలో ..

పెద్దపల్లి కమాన్, మార్చి 29: పెద్దపల్లి ట్రినిటీ ఇంజినీరింగ్, డీఎడ్ కళాశాల, ప్రైమరీ స్కూల్‌లో శనివారం ముందస్తు ఉగాది వేడుకలను నిర్వహించారు. విద్యా సంస్థల ఫౌండర్, మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి, చైర్మన్ దాసరి ప్రశాంత్‌రెడ్డి, మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ డాక్టర్ మమతారెడ్డి జ్యోతి ప్రజ్వలన చేసి పూజల్లో పాల్గొన్నారు. ఉగాది పచ్చడి సేవించి, పంచాంగ శ్రవణం గావించి విద్యార్థులు, ఉపాధ్యాయులు, అధ్యాపకులకు పండుగ శుభాకాంక్షలు తెలిపారు. వేడుకల్లో బీఈడీ, డీఎడ్ కళాశాల ప్రిన్సిపాల్స్ ఐ రజినీ, రెడ్డమ్మ హరి, బుర్ర తిరుపతి, ఇంజినీరింగ్ కళాశాల అకాడమిక్ డైరెక్టర్ అశోక్‌కుమార్, ఏవో సురేశ్, హెచ్‌వోడీ పద్మిని విజయ, అధ్యాపకులు ఉన్నారు.

గాయత్రీ విద్యానికేతన్‌లో..

పెద్దపల్లి గాయత్రీ విద్యానికేతన్‌లో విద్యాసంస్థల చైర్మన్ అల్లెంకి శ్రీనివాస్-రజినీ దంపతులు లక్ష్మీగణపతి, సరస్వతీ పూజలు చేసి ఉగాది వేడుకలను ప్రారంభించారు. షడ్రుచుల సమ్మేళనంతో ఉగాది పచ్చడి తయారు చేసి విద్యార్థులకు పంపిణీ చేశారు. విశ్వావసునామ సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఇక్కడ ప్రిన్సిపాల్ విజయ్, ఉపాధ్యాయులు ఉన్నారు.

సుల్తానాబాద్, మార్చి 29: స్థానిక శ్రీవాణి డిగ్రీ, పీజీ కళాశాలలో ఉగాది వేడుకలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు తయారు చేసిన ఉగాది పచ్చడి, భక్షాలు బాగున్నాయని అతిథులు కొనియాడారు. ఇక్కడ ఎంపీడీవో దివ్యదర్శన్‌రావు, ప్రిన్సిపాల్ బండారి కమలాకర్, బాలసాని శ్రీనివాస్, సాధిక్‌పాషా, అధ్యాపకులు, తదితరులు ఉన్నారు.

గోదావరిఖని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ..

ఫర్టిలైజర్‌సిటీ, మార్చి 29: గోదావరిఖని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో తెలుగు విభాగం ఆధ్వర్యంలో ఉగాది పచ్చడి విశిష్టత, పంచాంగ శ్రవణం వినిపించారు. ఇక్కడ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జై కిషన్ ఓజా, అధ్యాపకులు సమత, అరుణ, ఉన్నారు. అలాగే పట్టణంలోని అడ్డగుంటపల్లిలోని కృష్ణవేణి విద్యాసంస్థలలో సైతం ఉగాది వేడుకలు నిర్వహించారు.

మంథని పట్టణంలో..

మంథని/మంథని రూరల్, మార్చి29: మంథని పట్టణంలోని బాయ్స్ హై స్కూల్, మండలంలోని ఎక్లాస్‌పూర్ హైస్కూల్‌లో ముందస్తు ఉగాది వేడుకలను ఘనంగా నిర్వహించారు. ప్రధానోపాధ్యాయులు విద్యార్థులకు ఉగాది పండుగ గొప్పతనాన్ని వివరించారు. అనంతరం విద్యార్థులు భక్షాలు, ఉగాది పచ్చడి పంపిణీ చేశారు. ఇక్కడ హెచ్ఎం శ్రీనివాస్, సుచిత్ర, ఉపాధ్యాయులు తదితరులు ఉన్నారు.

ఎస్సీ, ఎస్టీల అభివృద్ధికి చర్యలు

పెద్దపల్లి, మార్చి29: జిల్లాలో షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య అధికారులకు సూచించారు. శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో కలెక్టర్ కోయ శ్రీహర్ష, అదనపు కలెక్టర్లు దాసరి వేణు, జల్ద అరుణశ్రీ, డీసీపీ కరుణాకర్, ఎస్సీ, ఎస్టీ కమిషన్ సభ్యులు రాంబాబునాయక్, లక్ష్మీనారాయణ, కుత్రం నీలాదేవి, రేణిగుంట్ల ప్రవీణ్, జిల్లా శంకర్‌తో కలిసి సమీక్షా సమావేశం నిర్వహించారు. జిల్లాలో వివిధ శాఖల ద్వారా అమలు చేస్తున్న ప్రభుత్వ కార్యక్రమాల వివరాలు, విద్యా, వైద్యం సంక్షేమ రంగంలో ఎస్సీ వర్గాలకు అందిస్తున్న సదుపాయాలను అదనపు కలెక్టర్ వివరించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ, జిల్లాలో పెండింగ్ ఉన్న ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సూచించారు. కోర్టుల్లో పెండింగ్ ఉన్న కేసులు శిక్ష వచ్చేలా సాక్ష్యాలను ప్రవేశపెట్టాలన్నారు. ఎస్సీ ఎస్టీ సమస్యలను పరిష్కరించి బాధితులకు సత్వరమే న్యాయం జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఎస్సీలు హత్యకు గురైతే వారి కుటుంబానికి ప్రభుత్వ ఉద్యోగం, పెన్షన్, భూమి మంజూరు చేయాలన్నారు. ఐదేండ్లుగా ఎస్సీ హత్య కేసుల్లో అందించిన పరిహార వివరాలు అందించాలని, అలాగే నెలవ్యవధిలో పెండింగ్ పరిహారం, ఉద్యోగం, పెన్షన్ మంజూరు చేయాలన్నారు. సమావేశంలో ఆర్డీవోలు గంగయ్య, సురేశ్, పెద్దపల్లి, గోదావరిఖని ఏసీపీలు కృష్ణ, రమేశ్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య

51మంది కానిస్టేబుళ్లకు పదోన్నతులు

ఫర్టిలైజర్‌సిటీ, మార్చి 29: కాళేశ్వరం జోన్ రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో 51మంది కానిస్టేబుళ్లకు హెడ్‌కానిస్టేబుల్‌గా పదోన్నతులు కల్పించి ఇతర ప్రాంతాలకు బదిలీ చేస్తూ కాళేశ్వరం జోన్ ఇన్‌చార్జి డీఐజీ, మల్టీజోన్-1 ఐజీ చంద్రశేఖర్‌రెడ్డి శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. వీరిని ములుగు, జయశంకర్ భూపాలపల్లి, కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లాలకు బదిలీ చేశారు.

వ్యవసాయాధికారుల ఫోన్ నంబర్లు

పెద్దపల్లి, మార్చి29: జిల్లా వ్యవసాయశాఖలో పని చేస్తున్న జిల్లా, డివిజన్, మండల స్థాయి అధికారుల ఫోన్ నంబర్లు మారాయి. కొత్త నంబర్లను డీఏవో దోమ ఆదిరెడ్డి శనివారం వెల్లడించారు. డీఏవో దోమ ఆదిరెడ్డి 8977752780, సహాయ వ్యవసాయ సంచాలకుడు జీ కాంతరావు (సాంకేతిక) 8977752790, డీఏవో ఆఫీస్ వ్యవసాయాధికారులు(సాంకేతిక) టీ జ్యోతిర్మయి 8977753326, ఈ అనిత 8977753327, వీ పూజ 8977753328, మంథని సహాయ వ్యవసాయ సంచాలకురారాలు ఎన్ అంజనీ 8977752806, పెద్దపల్లి సహాయ వ్యవసాయ సంచాలకుడు ఎం శ్రీనాథ్ 8977752820, మండల వ్యవసాయాధికారులు జీ రామకృష్ణ(కమాన్‌పూర్) 8977752821, డీ నవ్య(మంథని) 8977752822, జీ అనూష (ముత్తారం)8977752823, సీహెచ్ శ్రీకాంత్(రామగిరి) 8977752824, కే సతీష్ (అంతర్గాం) 8977752825, భాస్కర్ (ధర్మారం ఇన్‌చార్జి) 8977752827, ఎం ఉమాపతి (ఎలిగేడు) 8977752829, టీ ప్రత్యూ ష (జూలపల్లి) 8977752830, బీ భాస్కర్ (ఓదెల) 8977752831, బీ ప్రమోద్(పాలకుర్తి) 8977752838, కే అలివేణి (పెద్దపల్లి) 8977752839, కే ప్రకాశ్(రామగుండం) 8977752840, డీ నాగార్జున(కాల్వ శ్రీరాంపూర్) 8977752856, కే డేవిడ్ రాజు (సుల్తానాబాద్) 8977752880.

మెడికల్ కార్డుల దరఖాస్తుకు గడువు పెంపు

గోదావరిఖని/ రామగిరి, మార్చి 29: సింగరేణి సంస్థలో వివిధ కారణాలతో ఉద్యోగ విరమణ పొందిన రిటైర్డ్ కార్మికులు సీపీఆర్ ఎంఎస్ కింద సభ్యత్వం కోసం దరఖాస్తు చేసుకోవడానికి ఏప్రిల్ 15వ తేదీ వరకు గడువు తేదీ పొడిగించినట్లు ఆర్జీ-3 పర్సనల్ అధికారి సుదర్శనం, ఆర్జీ-1 అధికార ప్రతినిధి కిరణ్‌బాబు శనివారం వేర్వేరు ప్రకటనల్లో పేర్కొన్నారు. సంబంధిత గని లేదా విభాగంలో సంప్రదించి దరఖాస్తు అందజేయాలన్నారు.

బాలల కవి సమ్మేళనం

జూలపల్లి, మార్చి 29: ఉగాదిని పురస్కరించుకుని వెంకట్రావ్‌పల్లిలోని ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలో శనివారం బాలల కవి సమ్మేళనం ఏర్పాటు చేశారు. తెలుగు భాషలోని నీతి పద్యాలు, సూక్తులు, సామెతలు, పొడుపు కథలు వినిపించి సందడి చేశారు. తెలుగు భాష సంస్కృతి, పండుగుల విశిష్టత గుంచి చాటి చెప్పారు. అనంతరం టీచర్లు, విద్యార్థులకు ఉగాది పచ్చడి వితరణ చేశారు.

జూలపల్లి: మసీదులో ప్రార్థనలు చేస్తున్న మనోహర్‌రెడ్డి, రఘువీర్‌సింగ్

ధర్మారం: ఇఫ్తార్ విందులో పాల్గొన్న విప్ లక్ష్మణ్ కుమార్

ఇఫ్తార్ విందు

జూలపల్లి, మార్చి 29: రంజాన్‌ను పురస్కరించుకుని శనివారం మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ముస్లింలకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి హాజరై ముస్లింలతో మసీదులో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఒకరినొకరూ ఆత్మీయంగా ఆలింగనం చేసుకుని పండుగ శుభాకాంక్షలు చెప్పారు. ఇక్కడ జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ రఘువీర్‌సింగ్, మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ సయ్యద్ అక్బర్‌హుస్సేన్, ఏఎంసీ మాజీ చైర్మన్ లోక రవీందర్‌రెడ్డి, నాయకులు లాల్‌మహ్మద్, గౌష్‌పాషా, ఫజులుల్లా, ఫక్కీర్‌మహ్మద్, షాబొద్దీన్, అంకూస్, అబ్దుల్ రహమాన్, నన్నే సాహెబ్, తదితరులు ఉన్నారు.

పాలకుర్తి, మార్చి 29: బసంత్‌నగర్ గ్రామ పంచాయతీ పరిధిలో గల జమా మసీదులో శుక్రవారం డీసీసీ ప్రధాన కార్యదర్శి, కేశోరాం కాంట్రాక్టు కార్మిక యూనియన్ మాజీ అధ్యక్షుడు సూర సమ్మయ్య ఆధ్వర్యంలో ముస్లింలకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఇక్కడ సీనియర్ నాయకులు తలారి శంకర్, చిలగాని రాజేశం, ముస్త్యాల రత్నాకర్, గద్దల మహేందర్, మహ్మద్ షబ్బీర్, మహ్మద్‌గౌస్, తౌఫిక్, సమా ఉన్నారు.

ధర్మారం, మార్చి 29: మండల కేంద్రంలోని మసీదులో శనివారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు ఏర్పాటు చేయగా, ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ముస్లింలకు మందస్తు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఇక్కడ ఏఎంసీ చైర్మన్ లావుడ్యా రూప్లానాయక్, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు గాగిరెడ్డి తిరుపతిరెడ్డి, మసీదు కమిటీ అధ్యక్షుడు ఎండీ బాబా, గౌరవాధ్యక్షుడు ఎండీ గౌస్‌బాబా, మైనార్టీ నాయకులు ఎండీ హుస్సేన్, అబ్దుల్ ముజాయిద్, ఎండీ హఫీజ్, ఎండీ జహీర్, తదితరులు పాల్గొన్నారు.

ఖనిలో దవాఖానల తనిఖీ

ఫర్టిలైజర్‌సిటీ, మార్చి 29: గోదావరిఖని పట్టణంలోని మార్కండయ కాలనీలో రెండు ప్రముఖ ప్రైవేట్ దవాఖానలను శనివారం డీఎంహెచ్‌వో డాక్టర్ జీ అన్నా ప్రసన్నకుమారి తనిఖీ చేశారు. రోగులకు అందిస్తున్న వైద్య సేవలపై ఆరా తీశారు. బయోమెడికల్ వేస్ట్‌జ్‌ను ప్రాపర్‌గా డిస్పోజ్ చేయాలన్నారు. దవాఖాన చట్టప్రకారం నిబంధనలు పాటించకుంటే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

సద్వినియోగం చేసుకోవాలి

మంథని, మార్చి 29: ఇంటి పన్ను బకాయిలో వన్‌టైం స్కీం కింద చెల్లించి వడ్డీపై 90శాతం రాయితీని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ కమిషనర్ మనోహర్ శనివారం ఒక ప్రకటనలో సూచించారు. ఎల్ఆర్ఎస్ ద్వారా 25శాతం రాయితీతో ఈనెల31 లోగా పన్ను చెల్లించుకోవాలని తెలిపారు.

కరాటే విజేతకు అభినందనలు

జ్యోతినగర్ (రామగుండం), మార్చి 29: రామగుండం మండల కేంద్రానికి చెందిన వడ్డెపల్లి నవీన చత్తీస్‌గఢ్‌లో జరిగిన ఉషు జాతీయస్థాయి కరాటే పోటీల్లో రెండు విభాగాల్లో సిల్వర్, బ్రాంజ్ మెడల్ సాధించడంపై హిందూ, దళిత, బహుజన సంఘాల నాయకులు అభినందనలు తెలిపారు. శనివారం రామగుండం విచ్చేసిన నవీనకు రైల్వేస్టేషన్‌లో స్వాగతం పలికి సన్మానించారు. ఇక్కడ భవానీ యూత్ అధ్యక్షుడు నల్లి నరేశ్, బీజేపీ రామగుండం, ఎన్టీపీసీ మండలాఅధ్యక్షుడు మిట్టపల్లి సతీశ్‌కుమార్, ఎస్సీ రిజర్వేషన్ పరిరక్షణ సమితి జిల్లా అధ్యక్షుడు భూషపాక సంతోష్ మహారాజ్, రాజేశ్, మాజీ కార్పొరేటర్ కన్నూరి సతీశ్‌కుమార్, కరాటే మాస్టర్ వడ్డెపల్లి సురేశ్, బోయపోత్ రాము, కాంగ్రెస్ నేతలు బల్వాన్‌సింగ్, సదానందనం, సతీశ్, లక్ష్మణ్ ఉన్నారు.

సరిహద్దు జిల్లాల ఎస్సీల సమావేశం

ఫర్టిలైజర్‌సిటీ, మార్చి 29: రామగుండం పోలీస్ కమిషనరేట్ హెడ్ క్వార్టర్‌లోఎస్ఐబీ ఐజీ సుమతి శనివారం సరిహద్దు జిల్లాల ఎస్సీలు, వివిధ రాష్ట్రాల అధికారులతో శనివారం కీలక సమావేశం నిర్వహించారు. వేసవిలో నిషేధిత మావోయిస్టులు ఇతర రాష్ట్రాలకు వలస వెళ్లకుండా సరిహద్దుల్లో పటిష్టమైన భద్రత, అడవులలో కూంబింగ్, ఇటీవల జరిగిన ఎన్‌కౌంటర్లు, ఇతర అంశాలపై చర్చించారు. సమావేశంలో ఆదిలాబాద్ ఎస్పీ అఖిల్‌మహాజన్, జయశంకర్ భూపాలపల్లి ఎస్పీ కిరణ్‌కారే, కుమ్రంభీం ఆసిఫాబాద్ ఎస్పీ టీ శ్రీనివాసరావు, నిర్మల్ ఎస్పీ జానకీషర్మిల, రామగుండం సీపీ అంబర్ కిషర్‌ఝా, చత్తీస్‌గఢ్, మహారాష్ట్ర పోలీస్ ఉన్నతాధికారులు, తదితరులు పాల్గొన్నారు.

పాలిటెక్నిక్ కళాశాలలో ప్రవేశాలకు ఆహ్వానం

యైటింక్లయిన్ కాలనీ, మార్చి 29: సింగరేణి పరిధి శ్రీరాంపూర్ ఏరియాలోని పాలిటెక్నిక్ సాంకేతిక విద్య కళాశాలలో మ